ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి
శుక్రవారం | 19 జూన్ , 2026 | పేజీలు : 07

## న్యాయవాదులందరికీ హెల్త్ కార్డులు అందించాలి



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** తెలంగాణ రాష్ట్రంలోని అన్ని నమోదు చేసుకున్న న్యాయవాదులకు మెడికల్ ఇన్సూరెన్స్ హెల్త్ కార్డులు జారీ చేయాలని డిమాండ్ చేస్తూ, ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జూన్ 20న హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి ధర్నాకు సంబంధించిన కరపత్రాన్ని శుక్రవారం నల్లగొండ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎ. సతీష్, ప్రధాన కార్యదర్శి బి.అశోక్ కుమార్ అసోసియేషన్ హాలులో విడుదల చేశారు.ఈ సందర్భంగా ఐలు జిల్లా కార్యదర్శి అనంతుల శంకరయ్య మాట్లాడుతూ రాష్ట్రంలోని న్యాయవాదులు ప్రజలకు న్యాయసేవలు అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ, వారి ఆరోగ్య భద్రత విషయంలో ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులుస్వామిగౌడ్, సీనియర్ న్యాయవాదులు బాలయ్య, ఠాగూర్, నాగిరెడ్డి, డి. నర్సాజీ, నరేందర్, వెంకట్ రెడ్డి, లింగయ్య, యాదయ్య, బ్రహ్మచారి, వంశీకృష్ణ, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ రెడ్డి, గిరి లింగయ్య, గోపాల్, శేఖర్, లాలయ్య తదితరులు పాల్గొన్నారు.

**నల్లగొండ జిల్లాలో**

# 57.70 లక్షల మొక్కల పెంపకమే లక్ష్యం

కలెక్టర్ చంద్రశేఖర్



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో ఈ ఏడాది 57 లక్షల 70 వేల మొక్కలు నాటాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నట్లు జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని కోమటిరెడ్డి ప్రతీక్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన వనమహోత్సవ కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా వనమహోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించిన నేపథ్యంలో ప్రతి ఇంటిలో కనీసం ఆరు మొక్కలు నాటాలని సూచించారు. పార్కులు, రహదారుల వెంట, ఖాళీ స్థలాల్లో పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని కోరారు. మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న ఓపెన్ ప్లాట్లలో విస్తృతంగా మొక్కల పెంపకానికి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.లతీఫ్ సాబ్ గుట్టపై ఎలాంటి మొక్కలు నాటాలనే అంశంపై అటవీ శాఖ కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తోందని తెలిపారు.ఈ ఏడాది కార్పొరేషన్ ఆధ్వర్యంలో 1.65 లక్షల మొక్కలు నాటేందుకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని సూచించారు. గత ఏడాది జిల్లాలో 90 శాతం లక్ష్యాన్ని సాధించామని, ఈసారి 100 శాతం లక్ష్య సాధనకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు మొక్కల పెంపకం అత్యంత అవసరమని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మొక్కల అవసరం ఉందని, పెరుగుతున్న నిర్మాణాల కారణంగా పచ్చదనం తగ్గిపోతోందని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలోడిప్యూటీ మేయర్ అమీర్ అలీ,డీఎఓ రాజశేఖర్,జిల్లా ఎస్ పి శరత్ చంద్ర పవార్,అసిస్టెంట్ కలెక్టర్ శ్రీకాంత్ రెడ్డి,జె సి శ్రీనివాస్,కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర,డి ఐ ఈ ఓ దశ్రు నాయక్ ఉన్నారు.



## ప్రతిపక్షాల విమర్శలు నాకు ఆశీర్వాదం

ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

**ప్రజాపక్షం/బొమ్మలరామారం :** ప్రతిపక్షాల విమర్శలు తనకు ఆశీర్వాదమై పని చేస్తున్నాయని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. మండలంలోని మేడిపల్లి గ్రామంలో పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో చీకటిమామిడి, గ్రామంలో హెచ్ఎండిఏ నిధుల ద్వారా మంజూరైన సిసి రోడ్ అండర్ డ్రైనేజీపనులను బొమ్మలరామారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి చెక్కులను సోలిపేట గ్రామంలో బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాటర్ ఫిల్టర్‌ను, జెండా ఆవిష్కరణ చేశారు. ఈసందర్భంగా ఆయనమాట్లాడుతూ ప్రతిపక్షాలు చేసే విమర్శలు తనకు ఆశీర్వాదంగా పనిచేస్తాయని, నేను చేస్తున్న అభివృద్ధిని వారు ఓర్వలేక వారు మాట్లాడుతున్నారని అన్నారు. ఆలేరు నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలపడమే తన లక్ష్యమని ఆయన అన్నారు. పేద ప్రజల కళ్ళల్లో సంతోషమే తన ఆనందమని ఆయన అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో రాష్ట్రంలోనే ఆలేరు నియోజకవర్గం రెండవ స్థానంలో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చీర సత్యనారాయణ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాజేష్ పైలెట్, మండల మహిళా అధ్యక్షురాలు యంజాల కళ, సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షులు సూర్యప్రకాష్ రెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నందరాజు గౌడ్ పాల్గొన్నారు.

## జిపిఓ రజిత సస్పెండ్

**ప్రజాపక్షం/నకిరేకల్ :** సాదా బైనామా వ్యవహారంలో రూ.22 వేల లంచం డిమాండ్ చేశారన్న ఆరోపణలపై ఉన్నతాధికారులు విచారణ చేపట్టి తగిన చర్యలు తీసుకున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో శాలిగౌరారం మండలం చిత్తలూరు గ్రామ జీపీఓ రజితను సస్పెండ్ చేసినట్లు అధికార వర్గాల విశ్వసనీయ సమాచారం. ఘటనపై మరింత విచారణ కొనసాగుతున్నట్లు తెలిసింది.

## సాదా బైనామాల తిరస్కరణ ప్రత్యామ్నాయం?

**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం :** రాష్ట్రవ్యాప్తంగా సాదా బైనామాల సమస్య మరోసారి చర్చనీయంగా మారింది. దశాబ్దాల క్రితం రైతులు ,పేదలు మధ్యతరగతి ప్రజలు సాదాబైనామాల ద్వారా కొనుగోలు చేసిన భూములకు ఇప్పటికీ పూర్తిస్థాయి యజమాన్య హక్కులు, లభించకపోవడంతో వేలాది కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. సాదా బైనామాలా తిరస్కరణ చేయడమేంటి ప్రత్యామ్నాయం లేదా ... ప్రభుత్వాలు మారిన హామీలు ఇచ్చిన సమస్యకు శాశ్వత పరిష్కారం మాత్రం కనిపించకపోవడంతో బాధిత రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ముఖ్యంగా వ్యవసాయ భూములు, నివాస స్థలాలు సాదా బైనామాల రూపంలో చేతులు మారిన సందర్భాలు ఎక్కువగా ఉన్నాయి. అప్పట్లో రిజిస్ట్రేషన్ ప్రక్రియపై అవగాహన లేకపోవడం, అధిక ఖర్చులు ఇతర సాంకేతిక కారణాల వల్ల చాలా మంది కేవలం ఒప్పంద పత్రాల ఆధారంగానే భూములు కొనుగోలు చేశారు. ప్రస్తుతం ధరణి, భూభారతి, భూ రికార్డుల ఆధునికరణ నేపథ్యంలో ఆ భూముల యాజమాన్యాన్ని నిరూపించుకోవడం కష్టంగా మారింది. ముఖ్యంగా సాదా బై నామాల ఆధారంగా భూములు కలిగిన రైతులు బ్యాంకు రుణాలు, ప్రభుత్వ పథకాలు, సబ్సిడీలు, పొందలేకపోతున్నారు. అలాగే వారసత్వం మార్పిడిలు, భూముల విక్రయాలు, ప్రభుత్వ పరిహారం అభివృద్ధి పథకాల ప్రయోజనాలు పొందడంలోనూ అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. భూమి తమ ఆధీనంలో ఉన్నప్పటికీ చట్టబద్ధమైన రికార్డులు లేకపోవడంతో అధికారులు చర్యలు సరైన నిర్ణయాలు తీసుకుని పరిస్థితి లేదని వాపో తున్నారు. భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రత్యేక విధానాన్ని ప్రకటించి, పెండింగ్‌లో ఉన్న సాదా బైనామాల దరఖాస్తులను వేగంగా పరిశీలించాలని, భూమి కొనుగోలు చేసిన వ్యక్తుల హక్కులను రక్షించేలా సరళమైన విధానాన్ని రూపొందించి పారదర్శకంగా క్రమబద్ధీకరణ చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. భూమి మా వద్ద ఉంది పత్రాలు మా చేతిలో ఉన్నాయి కానీ యజమాన్య హక్కులు మాత్రం లేవు సాదా బైనామాల సమస్యకు ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చూపాలని సాదా బైనామాలా బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సాదా బైనామాలా సమస్యపై ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేసి బాధిత రైతులకు న్యాయం చేయాలని కోరుతున్నారు. రాష్ట్రంలో ఎన్నో ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న సాదా బైనామాల సమస్యపై ప్రభుత్వం దృష్టి సారించినప్పటికీ, మండలరెవెన్యూ, ఆర్డీవో స్థాయిలో ఇప్పటివరకు స్పష్టమైన విధానం వెలువడ లేదు. ప్రతి ఫైల్ కు కొర్రీలు పెడుతూ రిజెక్ట్ చేస్తున్నారు తప్ప సమగ్ర పరిశీలన చేసి సమస్య పరిష్కారం చేసిన దాఖలాలు లేవని ఆరోపణలు ఉన్నాయి. ప్రభుత్వం నిజమైన లబ్ధిదారులకు సాదా బైనామాలా వాళ్ళ ద్వారా జిపిఓ, మండల రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి తుది నిర్ణయం తీసుకునే అవకాశాలు ఉన్న క్షేత్రస్థాయిలో పరిగణలోకి తీసుకోకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు కూడా ఉన్నాయి.

## 21న నీట్- 2026 అండర్ గ్రాడ్యుయేషన్ ప్రవేశ పరీక్ష

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** నీట్ 2026 అండర్ గ్రాడ్యుయేషన్ ప్రవేశ పరీక్షను తిరిగి ఈనెల 21న మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల 15 నిమిషాల వరకు నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశించినట్లు జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ తెలిపారు.నీట్ పరీక్ష నిర్వహణకు గాను జిల్లాలో 7 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, నల్గొండ జిల్లా కేంద్రంలోని ఎన్జీ కళాశాల, ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల, పి ఎం శ్రీ కేంద్రీయ విద్యాలయ నల్గొండ, యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ ఎల్లారెడ్డి గూడ నార్కెట్ పల్లి మండలం, అలాగే నార్కెట్పల్లి మండలం ఎల్లారెడ్డి గూడ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ ,సోషల్ సైన్స్ కళాశాల, సైన్స్ కళాశాల, మరియు కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ కళాశాలలో మొత్తం 7 కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఆయన వెల్లడించారు.నీట్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించడంలో భాగంగా ఈనెల 21 న పైన పేర్కొన్న పరీక్ష కేంద్రాలలో 200 మీటర్ల పరిధిలో 144 సెక్షన్ సిఆర్పిసి 2023 బిఎన్ఎస్ చట్టం163వ సెక్షన్లు అమలు చేయాలని నల్గొండ నార్కెట్ పల్లి తహసిల్దార్లను ఆదేశించారు.అంతేకాక పరీక్ష నిర్వహించే 21వ తేదీ పరీక్షలు నిర్వహించే సమయమైన మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5:15 వరకు ఎలాంటి జిరాక్స్ కేంద్రాలు తెరిచి ఉండకుండా చూడాలని ఆదేశాలు జారీ చేశారు.



## సమృద్ధిగా యూరియా స్టాక్ నిల్వలు, పంపిణీ

**ప్రజాపక్షం/మునగాల:** మండలంలోని 3 ప్రైవేట్ డీలర్లు, 4 సహకార సంఘాలలో యూరియా పంపిణీ కార్యక్రమం ప్రారంభించినట్లు మండల వ్యవసాయ అధికారి బుంగ రాజు తెలిపారు. గురువారం మండలంలోని పిఏసిఎస్ సహకార సంఘ కార్యాలయంలో యూరియా పంపిణీ చేశారు. ప్రారంభంలో కొద్దిగా నెట్‌వర్కు సమస్య వచ్చినప్పటికీ తర్వాత వెంటనే బుకింగ్‌లు అయ్యాయి. గురువారం 6,114 బస్తాల యూరియాను ఫర్టిలైజర్ యాప్ ద్వారా 1675 మంది రైతులు బుక్ చేసుకుని తీసుకున్నారు. శనివారం రోజున యూరియా రైతులకు అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘాల కార్యదర్శులు బసవయ్య, ప్రవీణ్, శ్రీనివాస్, సుధాకర్, డీలర్లు రాజేష్, రామిరెడ్డి, ప్రసాద్ పాల్గొన్నారు.

## నోట్ పుస్తకాలు, బ్యాగులు పంపిణీ



**ప్రజాపక్షం/నడిగూడెం:** మండల పరిధిలోని రామాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఆశాజ్యోతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నోట్ పుస్తకాలు, బ్యాగులను గురువారం పంపిణీ చేశారు. ఈసందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపేందర్ రావు, ఫౌండేషన్ అధ్యక్షులు వెలిగేటి సుధాకర్ లు మాట్లాడుతూ విద్యార్థుల సౌకర్యార్థం కోసం ఫౌండేషన్ వారు సామాజిక సేవలో ఎప్పుడు ముందుండాలని, దాతృత్వం ప్రదర్శించినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఆర్థిక సహాయం

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** గత కొంతకాలంగా పట్టణానికి చెందిన కాటూరి వెంకటాచార్యులు పార్కిన్సన్ అనే వ్యాధితో బాధపడుతున్న ఆయనకు పట్టణంలోని పలు ఆలయాల అర్చకులు గురువారం వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా అర్చకులు, శ్వాస్ సభ్యులు మాట్లాడుతూ ఎవరికి ఏ కష్టం వచ్చినా అందరం కలిసి ఆదుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వేణుగోపాలాచార్యులు, మురళీధరాచార్యులు, దరూరి రామానుజాచార్యులు, శ్రీధరాచార్యులు, శ్రీనాథ్ ఆచార్యులు, సంకర్షణాచార్యులు, చింతాడ రామానుజాచార్యులు, దరూరి శ్రీకాంత్ ఆచార్యులు పాల్గొన్నారు.



## మానవతా దృక్పథం కలిగిన వ్యక్తి చిట్యాల సత్తిరెడ్డి



**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం :** చిట్యాల సత్తిరెడ్డి దశదినకర్మ కార్యక్రమం సంస్థాన్ నారాయణపురం మండలంలోని లింగ వారి గూడెం గ్రామంలోజరిగిన చిట్యాల సత్తిరెడ్డి దశదిన కార్యక్రమానికి పలువురు రాజకీయ ప్రముఖులు హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ సత్తిరెడ్డి గొప్ప మానవతావాది సామాజిక దృక్పథం కలిగిన వ్యక్తిత్వం కలిగినవాడని అన్నారు. ఆయన మరణం కుటుంబానికి తీరనిలోటని అన్నారు. సత్తిరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. దశదిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు, ఉజ్జిని రత్నాకర్ రావు, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అందోజు రవీంద్ర చారి, ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షుడు కే.శ్రీనివాస్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్ అంజాచారి, బచ్చనగోని గాలయ్య, బోల్లగిరి నరసింహ, గురిజ రామచంద్రం, తీర్పారి వెంకటేశ్వర్లు, పల్లా లెనిన్ రెడ్డి, మాజీ గీత కార్పొరేషన్ చైర్మన్ పల్లె రవి కుమార్, సిపిఐ మండల కార్యదర్శులు దుబ్బాక భాస్కర్, భీమనపల్లి రమేష్, సర్పంచ్ ముత్యాల అంజయ్య పాల్గొన్నారు.

## వీధి కుక్కల నివారణ చర్యలు ప్రభుత్వమే చేపట్టాలి



**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** వీధి కుక్కలను ప్రభుత్వమే నివారణ చర్యలు చేపట్టి గొర్ల కాపరి కుటుంబాన్ని ఆదుకోవాలని గొర్రెల మేకల పెంపకదారుల యాదాద్రి జిల్లా జీఎంపీఎస్ జిల్లా కార్యదర్శి దయ్యాల నరసింహ అన్నారు. భువనగిరి మండలం బస్వాపురం గ్రామంలో గురువారం అర్ధరాత్రి సమయంలో రాసాల ఐలయ్యకి ఉన్న 12 గొర్రెలను, మేకలను 10 దాడి చేసి చేసిన గొర్రెల మందను సందర్శించారు. ఈ సందర్భంగా దయ్యాల నరసింహ మాట్లాడుతూ యాదాద్రి జిల్లావ్యాప్తంగా రోజు ఏదో ఒక చోట కుక్కల దాడిలో గొర్రెలు చనిపోతున్నాయి అని, గొర్రెల, మేకల పెంపకదారులు లక్షలాది రూపాయలు నష్టపోతున్నారని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం కుక్కలను నివారణ చర్యలు చేపట్టాలన్నారు. గొర్రెలకు మేకలకు ఉచితంగా ప్రభుత్వమే ఇన్సూరెన్స్ లు చేయించి, గొర్రెల కాపరులను ఆదుకోవాలని కోరారు. గొర్రెల మేకల పెంపదాలకు ప్రభుత్వ భూములలో ఉచితంగా షెడ్డును నిర్మించాలని తక్షణమే ప్రభుత్వం గొర్రెలకు ఇన్సూరెన్స్ లు ప్రారంభించి గొర్ల కాపల కుటుంబాలను ఆదుకోవాలని నరసింహ అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు రాసాల బాల మల్లయ్య, జీఎంపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మధ్య పురం బాల్ నర్సయ్య, నరాల చంద్రయ్య, రాసాల దేవేందర్, బింగి నరసింహ, గొర్ల ఆంజనేయులు రాసాల నరసింహ, రాసాల భాగ్యరాజు, చిక్కుల స్వామి లు పాల్గొన్నారు.

## అవదూత చక్రవర్తి శ్రీరామదూత స్వామి వారి అవతరణ మహోత్సవం



**ప్రజాపక్షం/మేళ్లచెరువు:** మండల కేంద్రంలోని శ్రీ ఏరువాక గణపతి స్వామి వారి దేవాలయం వద్ద అవదూత చక్రవర్తి విశ్వగురువు, కలియుగ అవతార మూర్తి భగవాన్ శ్రీ శ్రీరామదూత స్వామి వారి 62వ అవతరణ మహోత్సవం(జన్మదిన) వేడుకలను అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అత్యధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి వారి నామస్మరణం చేస్తూ భజనలు ప్రత్యేక పూజలు, అధ్యాత్మిక కార్యక్రమాలను చాల ఘనంగా జరుపుకున్నారు. సాక్షాత్తు ఆ శ్రీమహావిష్ణువు దివ్య స్వరూపమే భగవాన్ శ్రీశ్రీ రామదూత స్వామి వారు అని, స్వామి వారిని నమ్ముకున్న వారికి వారి కర్మలు తొలగించి ఆరోగ్య, ఆర్థిక, కుటుంబ వ్యవసాయం, వివాహం, ఉద్యోగ, వ్యాపార సంబంధిత బాధలన్ని తొలగిపోతాయని, జీవితాలు సుఖ సంతోషాలతో వర్ధిల్లేలా అనుగ్రహిస్తూ ఉన్న దివ్య అవతారమూర్తి శ్రీ స్వామి వారు అని భక్తులు ఆయన మహిమలను తలుచుకుని తరించిపోతున్నారు. అనంతరం భక్తులకు స్వామి వారి తీర్థప్రసాదాలు, అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు వినతి



**ప్రజాపక్షం/రామన్నపేట :** చేనేత వస్త్రాల ఉత్పత్తి కేంద్రంగా గుర్తింపు పొందిన సిరిపురం గ్రామంలో రంగులు,రసాయనాల మిశ్రమ నీటిని శుద్ధి చేసే ప్లాంట్ వరకు గ్రామానికి సంబంధించిన మురుగునీరు మొత్తం చేరే విధంగా మెయిన్ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపి నిధులు కేటాయించాలని తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి రాపోలు నరసింహ, మాజీ ఉప సర్పంచ్ పున్న వెంకటేశం గారితో కలిసి నకిరేకల్ శాసనసభ్యులు,తెలంగాణ ప్రభుత్వ విప్ వేముల వీరేశం కు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా రాపోలు నరసింహ మాట్లాడుతూ,భారతదేశంలోనే మొట్టమొదటిసారిగా రంగులు, రసాయనాలకు సంబంధించిన నీటిని శుద్ధిచేసేవికేంద్రీకృత ఎఫ్లువెంట్ ట్రీట్మెంట్ ప్లాంట్ సిరిపురంలో ఏర్పాటు చేయడం గ్రామానికి గర్వకారణమని అన్నారు. ప్రస్తుతం గ్రామంలోని సుమారు 30 శాతం మురుగునీరు మాత్రమే ప్లాంట్కు చేరుతోందని, మిగిలిన 70 శాతం నీరు మెయిన్ డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడం వల్ల ప్లాంట్కు చేరడం లేదని వివరించారు. గ్రామం మొత్తం పరిధిలో సమగ్ర మెయిన్ డ్రైనేజీ వ్యవస్థను విస్తరించి,ప్రతి ఇంటి నుంచి వచ్చే మురుగునీరు శుద్ధి కేంద్రానికి చేరేలా చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వానికి కూడా విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు.ఈ అంశాన్ని నకిరేకల్ శాసనసభ్యులు,తెలంగాణ ప్రభుత్వ విప్ శ్రీ వేముల వీరేశం గారి దృష్టికి తీసుకెళ్లగా, ఆయన సానుకూలంగా స్పందించి గ్రామ అవసరాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి,గ్రామం మొత్తం మెయిన్ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటుకు అవసరమైన సహకారం అందించేలా కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

## కాంట్రాక్ట్ ప్రాతిపదికన ఉద్యోగాలు

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ హాస్పటల్ నందు కాంట్రాక్ట్ ప్రాతిపదికన ఉద్యోగాలు నియామకం చేయనున్నట్లు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మెడికల్ ఆఫీసర్ (1), ల్యాబ్ టెక్నీషియన్ (1) పోస్టులు ఖాళీగా ఉన్నాయని పేర్కొన్నారు. ఉద్యోగాల నియామకం కొరకు అర్హత, దరఖాస్తు, వేతనము పూర్తి వివరములు కొరకు వెబ్సైట్ https:// suryapet. telangana.gov.in నుండి డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. పూర్తి చేసిన దరఖాస్తులు ఇన్వార్డు విభాగం, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూర్యాపేట నందు 25.06.2026 సాయంత్రం 4 గంటల వరకు సమర్పించాలని తెలిపారు.

## పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



**ప్రజాపక్షం/చివ్వెంల :** పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంగా పనిచేస్తుందని ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని అక్కలదేవి గూడెం గ్రామంలో మందవ నాగరాజు మౌనిక ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశ కార్యక్రమంలో ఆయన హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ధరావత్ వీరన్న నాయక్, గ్రామ సర్పంచ్ అమరగాని ఆంజనేయులు, ఉపసర్పంచ్ అనూష, నాయకులు నంద్యాల సోమిరెడ్డి, సోమాని, మిర్యాల గోవింద్ రెడ్డి పాల్గొన్నారు.

## అర్వపల్లి ఎస్ఐ సస్పెన్షన్



**ప్రజాపక్షం/అర్వపల్లి :** పోలీస్ స్టేషన్‌లో రికార్డుల నిర్వహణలో లోపాలు, ఫిర్యాదులు స్వీకరించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలపై మండల ఎస్ఐ ఈట సైదులు సస్పెండ్ అయ్యారు. ఈ మేరకు మల్టీ జోన్2 ఐజి షానవాజ్ ఖాసీం ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా ఎస్పి కె. నరసింహ ఇటీవల అర్వపల్లి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేయగా స్టేషన్‌లో రికార్డుల నిర్వహణలో లోపాలను గుర్తించారు. అలాగే బాధితులు స్టేషన్‌కు ఫిర్యాదులు స్వీకరించకుండా కేసులు నమోదు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వెలుగులోకి వచ్చాయి. ఎస్ఐ సైదులుపై మొదటి నుండి అనేక అవినీతి ఆరోపణలు ఉన్నాయి. ఈ అంశమై జిల్లా ఎస్పీ ఉన్నతాధికారులకు సమగ్ర నివేదిక పంపగా దీనిపై మల్టీజోన్2 ఐజి షానవాజ్ ఖాసీం సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడంతో పోలీస్ శాఖలో చర్చనీయాంశమైంది.

## దాతలు సహకరించాలి

**ప్రజాపక్షం/మోటకొండూర్ :** మోటకొండూరు మండలంలోని తేర్యాలలో శివకేశవ ఆలయ పునర్ నిర్మాణానికి దాతలు ముందుకు వచ్చి సహకరించాలని తేర్యాల గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ మంత్రి స్వామి అన్నారు. ఆయన గురువారం శివ కేశవ ఆలయ సమీపంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా తేర్యాలలో శిథిలావస్థలో ఉన్న శివాలయం పునర్నిర్మాణానికి గ్రామంలో ట్రస్ట్ ఏర్పాటు చేసినట్లు ఆ ట్రస్టు ఆధ్వర్యంలో గుడి,బడి,గ్రామ అభివృద్ధి చేస్తున్నట్లు, గ్రామ అభివృద్ధిలో దాతలు అధికంగా విరాళాలు ఇచ్చి సహకరించాలని కోరారు. ఈసందర్భంగా మోట కొండూరు మండల కిసాన్ సెల్ అధ్యక్షులు సామ భూపాల్ రెడ్డి 1 లక్ష 116 రూపాయల చెక్కు అందించగా, జనగామ మున్సిపాలిటీ నాలుగవ వార్డు కౌన్సిలర్ మంత్రి సుమలత శ్రీశైలం 2 లక్షల116 రూపాయల చెక్కు అందజేశారు. జనగామ పట్టణంలోని ప్రముఖ వ్యాపార వేత్తలు శ్రీ లక్ష్మీ షాపింగ్ మాల్ యజమాని కైలాసం 51 వేలు, పోతు గంటి ఉప్పలయ్య శెట్టి 31 500 రూపాయలు విరా ళాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ భాజ మోహన్, వార్డు మెంబర్లు బుంగపట్ల శ్రీను, ఇంద్రాల ప్రహ్లాద, చిన్నం రమేష్, ట్రస్ట్ కమిటీ సభ్యులు రవీందర్ రెడ్డి, దాసరి మల్లారెడ్డి బాలగాని రాజు తదితరులు పాల్గొన్నారు.





## మహాసభ అసోసియేట్ సభ్యులుగా గోపారపు రాజు

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** సూర్యాపేటకు చెందిన గోపారపు రాజు తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులుగా నియామకమయ్యారు. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మి నారాయణ సంఘ కార్యాలయంలో నియామక పత్రం అందుకున్నారు. వీరు గత కొన్ని సంవత్సరాలుగా ఆర్యవైశ్య సంఘం కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నారని, భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహాసభ ప్రధాన కార్యదర్శి కొండ్లె మల్లికార్జున్, వాసవి సేవా కేంద్రం ప్రధాన కార్యదర్శి ఉప్పల రాజేశ్వర్ పాల్గొన్నారు.

## ఇంటిపై కూలిన చెట్టు



**ప్రజాపక్షం/ రామన్నపేట :** బుధవారం రాత్రి వీచిన ఈదురుగాలికి మండల కేంద్రంలోని టీటీడీ కళ్యాణ మండపం ఎదురుగా ఉన్న గంజి సుగుణమ్మ ఇంటిపై చెట్టు కూలడంతో ఇంటి పైకప్పు రేకులు పగిలి ఇంటి లోపలికి కొమ్మలు పడిపోయాయి. ఆ సమయంలో ఇంట్లో కుటుంబ సభ్యులు భోజనం చేస్తుండగా ఇంటి పైకప్పు సిమెంట్ రేకులు, చెట్టుకొమ్మలు ఒక్కసారిగా పడడంతో కుటుంబ సభ్యులు భయాందోళన గురయ్యారు. ఇంటిలోని ఒకచిన్న అమ్మాయికి తప్ప ఎవరికీ గాయాలు కాకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. ఇంటి పైకప్పు ధ్వంషం అయినందున ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని ఇంటి యజమానురాలు గంజి సుగుణమ్మ ప్రభుత్వాన్ని కోరారు.

## విద్యార్థులకు విద్యాపురస్కారాలు

**ప్రజాపక్షం/పెన్‌పహాడ్ :** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం పదవ తరగతి వార్షిక పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సూర్యాపేట మన అమ్మ హాస్పటల్ అధినేత డాక్టర్ దాచేపల్లి సుధీర్ కుమార్ ఆధ్వర్యంలో విద్యా పురస్కారాలు అందజేశారు. మండల వ్యాప్తంగా ఉన్న 8 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, కెజిబివి పాఠశాల, తెలంగాణ మోడల్ స్కూల్, మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల పాఠశాలలతో కలిసి మొత్తం 11 పాఠశాలల్లో ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థులకు రూ.2వేలు, ద్వితీయ స్థానంలో నిలిచిన వారికి రూ.వెయ్యి చొప్పున నగదు పురస్కారంతో పాటు మెమోంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి ధరావత్ వస్త్రం నాయక్, కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్ చికూరి అంజయ్య, సంద్యాల వినోద్ కుమార్, రవీంద్రబాబు, సురేష్, శ్రీపాది ఉపేందర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## విజ్ఞాన్స్ యూనివర్సిటీకి జాతీయ స్థాయి పేటెంట్

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** యాదాద్రి భువనగిరి జిల్లా, భూదాన్ పోచంపల్లి మండలం, దేశ్ముఖిలోని విజ్ఞాన్స్ యూనివర్సిటీకి జాతీయ స్థాయి పేటెంట్ లభించినట్లు విశ్వవిద్యాలయ డైరెక్టర్ ప్రొఫెసర్ వైవీ దాసేశ్వరరావు గురువారం వెల్లడించారు. అపారటస్ ఫర్ కంట్రోల్ మిక్సింగ్ ఆఫ్ కాంక్రీట్ అట్ కన్స్ట్రక్షన్ సైట్స్' అనే అంశంపై విశ్వవిద్యాలయానికి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ హరిశేఖర్ మిట్ట చేసిన పరిశోధనకుగానూ భారత ప్రభుత్వ పేటెంట్ కార్యాలయం పేటెంట్ను మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ ప్రతిష్టాత్మక పేటెంట్ సాధించిన పరిశోధక బృందంలో విజ్ఞాన్స్ యూనివర్సిటీ నుంచి డాక్టర్ హరిశేఖర్ ఏకైక ప్రతినిధిగా, సహరచయితగా వ్యవహరించి ఈ ఘనత సాధించారని పేర్కొన్నారు. సహ పరిశోధకులుగా డాక్టర్ శ్రీకాంత్ సర్జెరావ్ బొబాడే, డాక్టర్ సువందన్ సరస్వత్, డాక్టర్ ప్రియాంక సింగ్, డాక్టర్ దివ్య చంద్ర, మిస్టర్ నితిన్ కుమార్ చౌహాన్,




డాక్టర్ రుచి సరస్వత్, మిస్టర్ వికాస్ కుమార్ సింగ్లా, మిస్టర్ నీరజ్ వర్మ, డాక్టర్ మొహమ్మద్ మజిద్ ఉన్నారని వివరించారు. జాతీయ స్థాయి పేటెంట్ సాధించి విశ్వవిద్యాలయ కీర్తి ప్రతిష్టలను పెంచిన డాక్టర్ హరిశేఖర్ మిట్టను విజ్ఞాన్స్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, ఇన్చార్జి వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ కేవీ క్రిష్ణకిశోర్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పీఎంవీ రావు, డైరెక్టర్ ప్రొఫెసర్ వైవీ దాసేశ్వరరావు ప్రత్యేకంగా అభినందించారు.

## డిజిటల్ లెర్నింగ్ శిక్షణ కార్యక్రమం



**ప్రజాపక్షం/రామన్నపేట :** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల రామన్నపేటలో అన్న,అక్క మెంటర్ షిప్ కార్యక్రమానికి అనుబంధంగా నిర్వహించిన రెండు రోజుల డిజిటల్ లెర్నింగ్ శిక్షణా కార్యక్రమం ఈరోజుతో ముగిసింది. ముగింపు కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రధానాచార్యులు ఆచార్య రాహత్ ఖానం మాట్లాడుతూ నేడు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రాధాన్యత ఎంతో ఉందని విద్యార్థులు ఇటువంటి సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకొని చక్కని ఉపాధిని పొందడానికి అవకాశం ఉంటుందని అన్నారు.ఈ రెండు రోజుల శిక్షణ ద్వారా తాము నేర్చుకున్న ఏఐ పరిజ్ఞానాన్ని ఆయా పాఠశాలలకు వెళ్లి కళాశాల విద్యార్థులు అక్కడి విద్యార్థులకు అవగాహన కలిగిస్తారని అన్నారు. ఈ కార్యక్రమానికి నోడల్ ఆఫీసర్లుగా డాక్టర్ జె. చినబాబు, డాక్టర్ సిహెచ్.వెంకటేశ్వర్లు,డాక్టర్ జి.సునీత వ్యవహరించారు.ఈ కార్యక్రమం ద్వారా విజ్ఞాన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్సెస్ అండ్ టెక్నాలజీ అధ్యాపకులు డాక్టర్ జనార్ధన్ విద్యార్థులకు ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ డిజిటల్ లెర్నింగ్ పరిజ్ఞాన వినియోగం, తదితర అంశాలపై రెండు రోజులు శిక్షణ అందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పి. వెంకటేశ్వర రావు, ఐక్యుసి కోఆర్డినేటర్ డాక్టర్ లక్ష్మీ నీలిమ, అధ్యాపకులు డాక్టర్ తండు కృష్ణ కౌండిన్య, ఎం.అనిత, డాక్టర్ జి. కిషన్,డాక్టర్ పి.బ్రహ్మం, డాక్టర్ ఎం.రవీందర్ రావు తదితర అధ్యాపకులతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతీ ఒక్కరూ పాటుపడాలి

**ప్రజాపక్షం/చండూరు:** పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని చండూరు ఆర్డీఓ వనజా రాణి , చండూరు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు గురువారం చండూరు మున్సిపాలిటీలో వనమహోత్సవ కార్యక్రమం చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు , మున్సిపల్ కమీషనర్ మల్లేశం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడినది. మున్సిపాలిటీ ఆవరణలో ప్రజా ప్రతినిధులు , అధికారులతో కలిసి మొక్కలను నాటారు. అనంతరం ఆర్డీఓ వనజా రాణి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ , వాతావరణ సమతుల్యతను కాపాడటంలో మొక్కలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ మున్సిపాలిటీలో ఉన్న ప్రతి కుటుంబం కనీసం ఒక మొక్క నాటి సంరక్షించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కమీషనర్ మల్లేశం , తహసీల్దార్ రమాకాంత్ శర్మ, మున్సిపల్ వైస్ చైర్మన్ భూతరాజు దశరథ , కౌన్సిలర్లు తేలుకుంట్ల రాజకుమారి చంద్రశేఖర్ , కొండ్రెడ్డి మధు, కోడి సుష్మావెంకన్న, కటకం రమేష్ పాల్గొన్నారు.



## నాణ్యమైన పత్తి విత్తనాలను విక్రయించాలి

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** నాణ్యమైన పత్తి విత్తనాలను మాత్రమే రైతులకు విక్రయించాలని నల్గొండ జిల్లా వ్యవసాయ అధికారి వినోద్‌కుమార్ ఫర్టిలైజర్, విత్తనాల డీలర్లకు సూచించారు. గురువారం ఆయన మండల కేంద్రంలోని ఫర్టిలైజర్, విత్తనాల దుకాణాలలో నకిరేకల్ ఏడిఏ విజేందర్‌రెడ్డితో కలిసి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం సూచించిన వరి వంగడాలను మాత్రమే రైతులకు విక్రయించాలని అన్నారు. ఖరీఫ్ సీజన్‌లో ప్రభుత్వం విడుదల చేసిన వరి రకాలను మాత్రమే రైతులు సాగుచేయాలని ఫర్టిలైజర్ షాపులకు వచ్చిన రైతులకు సూచించారు. ప్రభుత్వం సూచించిన వరి రకాలను సాగు చేస్తే బోనస్ కూడా వస్తుందని తెలియజేశారు. యురియా విక్రయాల కోసం యాప్ ఆధారిత బుకింగ్ ప్రక్రియ మరో రెండు, మూడు రోజులలో ప్రారంభం అవుతుందని అన్నారు. రైతులకు విత్తనాలను విక్రయించేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని డీలర్లకు సూచించారు. ఎవరైనా నకిలి విత్తనాలను రైతులకువిక్రయించినట్లయితే అలాంటి వారిపై చట్టరిత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చించారు. ఆయన వెంట మండల వ్యవసాయాధికారి ఎర్రంశెట్టి జానకిరాములు, నల్గొండ ఏవో శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.



## తెలంగాణ ఉద్యమకారుల సంఘం భువనగిరి అసెంబ్లీ నియోజకవర్గం అధ్యక్షుడిగా బాలరాజు

**ప్రజాపక్షం/భువనగిరి :** తెలంగాణ ఉద్యమకారుల సంఘం భువనగిరి అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షులుగా తెలంగాణ ఉద్యమకారుడు కనక బాలరాజును నియమిస్తూ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పూస శ్రీనివాస్ నియామక పత్రాన్ని గురువారం అందజేశారు. ఈ సందర్భంగా కనక బాలరాజు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సమయంలో ప్రాణాలకు తెగించి ఉద్యమాన్ని నడిపించామని కానీ ప్రభుత్వం ఉద్యమకారులను పక్కనపెట్టి దళారీలకు ప్రాధాన్యతనిస్తూ ఉద్యమకారులకు న్యాయం చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నమ్మకంతో పదవి బాధ్యతలు అందించిన రాష్ట్ర అధ్యక్షులు పుస శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు కుడిమల కృష్ణ, ముష్కే జయపాల్ రెడ్డి, డిఎస్ మాణిక్యమ్మ బుర్రి ఐలయ్య, మంతపురి వినోద్, ఉద్యమకారులు పాల్గొన్నారు.



## గ్రామశాఖ కమిటీ ఎన్నిక



**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల పరిధిలోని పెద్దపడిశాల నూతన కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ కమిటి ఎన్నిక జిల్లా డిసిసి అధ్యక్షులు, ప్రభుత్వ విప్, ఆలేరు ఎంఎల్ఏ బీర్ల అయిలయ్య ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇమ్మడి దశరథ గుప్త ఆధ్వర్యంలో గురువారం ఎన్నుకోవడం జరిగింది. ఈసందర్భంగా గ్రామశాఖ అధ్యక్షులుగా జక్కుల శ్రీను, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా బుర్ర గణేష్, సోషల్ మీడియా కన్వీనర్‌గా కోడెల వినోద్, మహిళా అధ్యక్షురాలిగా లలితలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈకార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ లింగాల బిక్షం, మాజీ జెడ్పిటిసి విశాలాక్షి, ఆంజనేయులు, కొమురయ్య, రమేష్, నరేష్‌రెడ్డి, నరేష్, శివారెడ్డి పాల్గొన్నారు.

## వధూవరులకు ఆశీర్వాదం



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** మండల పరిధిలోని మంత్ర్యతండాకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు రమావత్ వస్త్రాం కుమార్తె వివాహం గురువారం మండల కేంద్రంలోని జనప్రియ గార్డెన్‌లో జరిగింది. ఈ వివాహ వేడుకకు దేవరకొండ ఎంఎల్ఏ నేనావత్ బాలునాయక్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. రామునిగుండ్లతండా, ఫకీర్‌పురం గ్రామాలలో జరిగిన వివాహ వేడుకలకు కూడా ఎంఎల్ఏ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ డా. వేణుధర్‌రెడ్డి, సర్పంచ్‌లు రమావత్ రాజునాయక్, రమావత్ సరస్వతి రవినాయక్, జువ్వ నాగమణి సత్తయ్య, మాడ్గుల యాదగిరి, రమావత్ లాలునాయక్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు కిన్నెర హరికృష్ణ, మార్కెట్ డైరెక్టర్ పెద్దిశెట్టి సుధాకర్, రాములునాయక్, లచ్చిరాంనాయక్, భీంసింగ్ తదితరులు పాల్గొన్నారు.

## త్వరితగతిన పనులు పూర్తి చేయాలి

**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల ఆవరణలో నిర్మిస్తున్న భవిత కేంద్రాన్ని గురువారం జిల్లా కమ్యూనిటి మొబిలైజింగ్ అధికారి లింగారెడ్డి పరిశీలించారు. త్వరిత గతిన భవిత కేంద్రం నిర్మాణ పనులను పూర్తి చేయాలని పంచాయతీ రాజ్ ఏఈ, మండల విద్యాధికారి, సంబంధిత కాంట్రాక్టర్‌ను చరవాణి ద్వారా సూచించారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థులతో ముచ్చటించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సుచరిత, ఉషాకిరణ్, ఐఈఆర్పి సత్యం పాల్గొన్నారు.



## ఆర్థిక సహాయం అందజేత

**ప్రజాపక్షం/చండూరు:** మండల పరిధిలోని పుల్లెంల గ్రామానికి చెందిన పెసర్ల చింతయ్య పెద్ద కుమారుడు పెసర్ల గౌతమ్ అరోగ్యం బాగలేకపోవడంతో అస్పిటల్‌లో చికిత్స పొందుతున్నాడు. ఇట్టి విషయాన్ని పుల్లెంల కాంగ్రేస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దృష్టికి తీసుకుకోవడంతో స్పందించిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి బాధిత కుటుంబానికి 2లక్షల రూపాయల ఆర్థిక సహాయంను ప్రకటించారు. గురువారం గ్రామ కాంగ్రేస్ నాయకులు 2లక్షల రూపాయల చెక్కును బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో పుల్లెంల సర్పంచ్ ముక్కాంల వెంకన్న యాదవ్ , ఉపసర్పంచ్ సిహెచ్ ఊషయ్య , కాంగ్రేస్ గ్రామ శాఖ అధ్యక్షుడు వడ్డగోని చంద్ర శేఖర్ గౌడ్ , మాజీ ఎంపిటిసిలు సీత యాదయ్య , రాఘవేందర్ పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం



**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రానికి చెందిన అనపర్తి బిక్షం అనారోగ్యంతో మరణించడంతో విషయం తెలుసుకున్న మబ్బు అబ్బాస్ ఫౌండేషన్ చైర్మన్ మబ్బు మహేష్ వారి కుటుంబాన్ని గురువారం పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలుపుతూ రూ. 5016లను ఆర్థిక సాయంగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాచిల్ల ఉప సర్పంచ్ పందుల రమేష్, పరశురాములు, యాదగిరి, రాములు, రాజమల్లు, బిక్షం, ఆంజనేయులు, రాజు, కిష్టయ్య, నాగరాజు, పరశురాములు, సురేష్, భాస్కర్, భరత్, విష్ణు పాల్గొన్నారు.

## అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** పోచంపల్లి మండలం ఇంద్రియాల గ్రామంలో శ్మశాన వాటిక వద్ద గ్రామ పంచాయితీ 15వ ఆర్థిక సంఘం నిధులతో అండర్ డ్రైన్‌జీకి పనులకు ఆ గ్రామ సర్పంచ్ దిరావత్ వెంకటేష్ గురువారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమములో ఉప సర్పంచ్ రెవల్లీ అశోక్ మాజీ ఎంపీటీసీలు ఏదునోజు రాజానారాయణ, మొగిలిపాక సంతోష్, వార్డ్ మెంబర్స్ మొగిలిపాక గోపాల్, కుమ్మరి బుచ్చిబాబు, మొగిలిపాక అనిత సుధాకర్, పెద్దిరెడ్డి యాదగిరి, గరిసె జంగయ్య పాల్గొన్నారు.



## పట్టణ ప్రజల సమస్యల పరిష్కారానికి మార్నింగ్ వాక్



**ప్రజాపక్షం/దేవరకొండ;** దేవరకొండ పట్టణ ప్రజల సమస్యల పరిష్కారానికై దేవరకొండ ఎంఎల్‌ఏ నేనావత్ బాలునాయక్ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. గత కొన్ని నెలల క్రితం గ్రామాల్లో ఎంఎల్‌ఏ మార్నింగ్ వాక్ విత్ పీపుల్ పేరుతో గ్రామాల్లో సమస్యలను పరిష్కరించేందుకు అధికారులతో కలిసి వెళ్లి పరిష్కారం చూపారు. మరళ అదే కార్యక్రమాన్ని గురువారం దేవరకొండ పట్టణంలోని 20వ వార్డులో ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఉదయాన్నే కాలనీల్లో కలియతిరిగి ప్రజల సమస్యలను తెలుసుకొని అధికారులతో అప్పుడే పరిష్కారమయ్యే వాటికి తక్షణమే పరిష్కారించేలా ఆదేశించారు. ఈసందర్భంగా మునిపల్ అధికారుల, చైర్మన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి వార్డులోని సమస్యలను పరిశీలించి ప్రజల నుండి నేరుగా వినతులు స్వీకరించారు. ఈసందర్భంగా వార్డుల్లో ఇళ్లు లేని నిరుపేద కుటుంబాలకు వెంటనే ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలని అధికారులను ఎంఎల్‌ఏ ఆదేశించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో నగరాభివృద్ది నిధులతో నూతనంగా నిర్మించనున్న సిసిరోడ్డు పనులకు ఎంఎల్‌ఏ బాలునాయక్ శంకుస్థాపన చేశారు. ఆసుపత్రికి వచ్చే రోగులు, ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించేందుకు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు, ఆలంపల్లి నర్సింహా, మున్సిపల్ అధికారులు, కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ స్కూళ్లు, కాలేజీల దోపిడీని అరికట్టాలి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల దోపిడీని అరికట్టాలని ఎమ్మార్పీఎస్ నల్గొండ జిల్లా అధ్యక్షుడు రామాంజి సైదులు డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగ ఆదేశాల మేరకు నల్గొండ జిల్లా కలెక్టర్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్గొండ జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల యాజమాన్యాలు తమ ఇష్టానుసారంగా ఫీజులను వసూలు చేస్తున్నాయని మండిపడ్డారు. పేరెంట్స్ కమిటీలతో కనీసం సంప్రదించకుండా ఫీజులు పెంచుతూ విద్యార్థుల తల్లిదండ్రులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పిల్లల చదువుల కోసం తల్లిదండ్రులు అప్పులు చేసి మరీ ఫీజులు కడుతుంటే, యాజమాన్యాలు మాత్రం ప్రతి సంవత్సరం ఫీజులను పెంచుకుంటూ పోతున్నాయని ధ్వజమెత్తారు. ఫీజులను ప్రభుత్వం ప్రతిపాదించిన ప్రైవేట్ స్కూల్ ఫీజు రెగ్యులేటరీ బిల్లు 2026 ప్రకారం ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాదిగ కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు చింత బాబు మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నూకపంగు కాశయ్య మాదిగ, నల్గొండ ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి ఇంద్రపల్లి శ్రీనివాస్ మాదిగ, నాయకులు ఇంద్రపల్లి బుచ్చిబాబు మాదిగ, రేగూరి కోటేష్ మాదిగ పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాలల ఫీజుల దోపిడీని అరికట్టాలి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ప్రైవేటు పాఠశాలల్లో సాగుతున్న ఫీజుల దోపిడీని తక్షణమే అరికట్టాలంటూ మిర్యాలగూడ పట్టణంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ సంఘాల ఆధ్వర్యంలో గురువారం నిరసన వ్యక్తంచేశారు. స్థానిక ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహం ఎదుట ప్రభుత్వ దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమల గిరి అశోక్ మాట్లాడుతూ మిర్యాలగూడ పట్టణంలో విచ్చలవిడిగా విద్యా వ్యాపారం కొనసాగుతున్నప్పటికీ విద్యాశాఖ అధికారులు వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం దారుణమన్నారు. దీనివల్ల విద్యార్థుల తల్లి దండ్రులు ఆర్థికంగా ఎంతో నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అడ్మిషన్లు, స్కూల్ ఫీజులు, పుస్తకాల పేరిట వేలాది రూపాయలు వసూళ్లు చేస్తున్నా కూడా ప్రజాప్రతినిధులు, అధికారులు ఎందుకు కట్టడి చేయడం లేదో అర్థం కావడం లేదన్నారు. మిర్యాలగూడలో ఫీజులను కట్టడి చేయకుంటే మాత్రం విద్యాశాఖ కార్యాలయాలతో పాటు ప్రజాప్రతినిధుల కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సురేష్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జక్కా నాగేశ్వరరావు, గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు లావురి రవీందర్ నాయక్, బీసీ యువజన సంఘం జిల్లా కన్వీనర్ సిద్ధం రాజు, లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు సైదా నాయక్, బీసీ యువజన సంఘం పట్టణ నాయకులు పట్టేటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మోదీ నాయకత్వంలో భారత్‌కు ప్రత్యేక స్థానం



**ప్రజాపక్షం/దేవరకొండ;** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 12ఏళ్ల పాలన విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా బిజెపి ఎస్సి మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు అంకూరి నర్సింహా పార్టీ శ్రేణులతో కలిసి మొక్కలు నాటి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జరిగిన బిజెపి దేవరకొండ మండల శాఖ అధ్యక్షులు నేనావత్ రామునాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండల సమావేశంలో నర్సింహా మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం ప్రపంచ వేదికపై విశిష్ట స్థానం సంపాదించిందన్నారు. అభివృద్ధి చెందిన భారత దేశం లక్ష్యంగా వికసిత్ భారత్ 2047 దిశగా కేంద్ర ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. రాబోయే రోజుల్లో కూడా పార్టీ కార్యకర్తలు కేంద్ర ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, బిజెపి సిద్ధాంతాలను మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. సీనియర్ నాయకులు వినోద్ రాథోడ్, చండీశ్వర్, తిరుపతయ్య, అంజి, రవీందర్, గిరి, సావిత్రి, లచ్చిరాం, బాలస్వామి పాల్గొన్నారు.



## పౌష్టికాహారాన్ని మహిళలు సద్వినియోగం

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** అంగన్వాడీ కేంద్రాల్లో మహిళలు, శిశువులకు పౌష్టికాహారం అందిస్తామని సద్వినియోగం చేసుకోవాలని మిర్యాలగూడ ఐసిడిఎస్ అర్బన్ ప్రాజెక్ట్ సూపర్ వైజర్ ఎండి.నజీమాబేగం కోరారు. గురువారం పాపసులదిబ్బ అంగన్వాడీ కేంద్రంలో సిడిపిఓ పి.వేణుగోపాల్ రావు ఆదేశాలతో 19 వరకు నిర్వహించే అమ్మ మాట అంగన్వాడి బాటకార్యక్రమంలో భాగంగా గాంధీనగర్ సెక్టార్ పరిధిలోని అంగన్వాడీ కేంద్రాలలో అమ్మ మాట అంగన్వాడీ బాట కార్యక్రమం నిర్వహించారు. నజీమాబేగం ఈ సంవత్సరం నమోదైన అంగన్వాడీ విద్యార్థిని విద్యార్థులకు అక్షరాబ్యాసం చేయించారు.ఇంటింటికి వెళ్లి 3 సంవత్సరాలు నిండిన పిల్లలందరినీ అంగన్వాడి కేంద్రంలో నమోదు చేయాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ తూడి అరుణ, ఉమారాణి, హెల్పర్స్ లక్ష్మీకాంత, పాఠశాల కమిటీ సభ్యులు పిచ్చమ్మ, అంగన్వాడి చిన్నారుల తల్లిదండ్రులు, వార్డు పెద్దలు, కొత్తగా నమోదైన పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఎన్నారై నవీన్‌రెడ్డి ఆర్థికసాయం



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ప్రతిభ ఉండి ఆర్థిక స్థోమత లేక ఉన్నత చదువులకు దూరమవుతున్న నిరుపేద విద్యార్థిని మహేశ్వరికి అమెరికాలో స్థిరపడిన ఎన్నారై గుమ్మిర్తి నవీన్‌రెడ్డి ఆర్థిక సాయం అందించారు. పట్టణంలోని సీతారాంపురానికి చెందిన ధనావత్ మహేశ్వరి కేశవ మెమోరియల్‌లో బీటెక్ ఫ్రీ సీటు సాధించినప్పటికీ, హైదరాబాద్‌లో హాస్టల్ ఖర్చులు భరించలేని గడ్డు పరిస్థితిలో ఉంది. తండ్రి లేని ఆ బిడ్డను తల్లి కూలి పని చేస్తూ చదివిస్తోంది. ఈ విషయాన్ని మట్టి మనిషి వేనేపల్లి పాండురంగారావు ద్వారా తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి తక్షణమే స్పందించారు. ఎన్నారై గుమ్మిర్తి నవీన్‌రెడ్డి, ఆయన తండ్రి వెంకట్ రెడ్డిలతో మాట్లాడి ఆ విద్యార్థినికి భరోసా కల్పించారు. మహేశ్వరి హాస్టల్ ఖర్చుల కోసం 2026/27 విద్యా సంవత్సరం అంతా ప్రతి నెల 5000 రూపాయల చొప్పున అందిస్తామని ఎన్నారై హామీ ఇచ్చారు. అందులో భాగంగా మొదటి నెల సహాయాన్ని గురువారం కాంగ్రెస్ నాయకుల చేతుల మీదుగా విద్యార్థిని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నూకల వేణుగోపాల్ రెడ్డి, మట్టిమనిషి వేనేపల్లి పాండురంగారావు, చిన్నపంగ శ్రవణ్, తనయుడు శ్రీమంత్ రెడ్డి పాల్గొన్నారు.

## రికార్డులు సక్రమంగా నిర్వహించాలి

**ప్రజాపక్షం/త్రిపురారం:** ప్రభుత్వ కార్యాలయాల్లో రికార్డులను సక్రమంగా నిర్వహిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని మిర్యాలగూడ రెవెన్యూ డివిజనల్ అధికారిఆర్‌డిఓ రమణారెడ్డి సూచించారు.గురువారం త్రిపురారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి వివిధ శాఖల రికార్డులు,దస్త్రలు,పెండింగ్ దరఖాస్తుల వివరాలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆర్‌డిఓ మాట్లాడుతూ కార్యాలయ సిబ్బంది సమయపాలన పాటిస్తూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని అన్నారు.ప్రజల నుంచి వచ్చే దరఖాస్తులను నిర్లక్ష్యం చేయకుండా సకాలంలో పరిష్కరించాలని సూచించారు.ముఖ్యంగా విద్యార్థులకు అవసరమైన కుల,ఆదాయ,నివాస ధృవీకరణ పత్రాలను నిర్ణీత గడువులోగా జారీ చేయాలని ఆదేశించారు. ఈ తనిఖీలో తహసీల్దార్ ప్రమీల,రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు (ఆర్‌ఐలు),కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## నిబంధనలు పాటించాలి

**ప్రజాపక్షం/హాలియా:** విత్తన చట్ట నిబంధనలను ఎరువుల విక్రయదారులు కచ్చితంగా పాటించాలని డీఈవో వినోద్ కుమార్ అన్నారు. గురువారం హాలియాలోని ఎరువుల విక్రయ కేంద్రాలను ఆయన తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎరువుల నియంత్రణ ఉత్తర్వులు, విత్తన చట్ట నిబంధనలను కచ్చితంగా పాటించాలని సూచించారు. ఎరువులను గరిష్ట చిల్లర ధర ఎంఆర్‌పి ధరలకే విక్రయించాలని ఎరువులు డీలర్లకు చెప్పారు. రాబోయే రెండు రోజుల్లో యూరియా బుకింగ్ యాప్ ప్రారంభం కానునందున డీలర్లు అందరూ అప్రమత్తంగా ఉండి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా యూరియా సరఫరా చేయాలని ఆదేశించారు. వీరి వెంట మండల వ్యవసాయ అధికారి వెంకన్న తదితరులు ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



**ప్రజాపక్షం/హాలియా:** రోడ్డు ప్రమాదంలో షేక్ నన్నే జాని(67) అనే వ్యక్తి మృతి చెందినట్లు ఎస్ఐ సాయి ప్రశాంత్ తెలిపారు. దీనికి సంబంధించిన వివరాలు ఎస్ఐ తెలిపిన ప్రకారం హాలియా పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం హాలియా మిర్యాలగూడ ప్రధాన రహదారిలో బైక్ పై వెళ్తున్న షేక్ నన్నే జానీ ఎడవల్లి ఏసోబును హాలియాకు చెందిన ఒక ప్రైవేట్ పాఠశాల బస్సు వెనుక నుంచి ఢీ కొట్టింది.ఈప్రమాదంలో ఇద్దరు గాయపడ్డారు.వీరిలో నన్నే జానీకి తీవ్ర గాయాలు కావడంతో చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు.మరో వ్యక్తి ఎడవెల్లి ఏసోబు ప్రస్తుతం చికిత్స పొందుతున్నట్లు.మృతుని కుమారుడు షేక్ ఉమర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ సాయి ప్రశాంత్ తెలిపారు.

## ఉప సర్పంచ్‌ల ఫోరం నూతన కమిటీ



**ప్రజాపక్ష/భూదాన్ పోచంపల్లి :** పోచంపల్లి మండలం ఉప సర్పంచ్‌ల ఫోరం నూతన కమిటీ గురువారం ఏర్పాటైంది. గౌరవ అధ్యక్షులుగా పడమటి మహిపాల్ రెడ్డి అధ్యక్షులుగా బొమ్మగోని పరమేష్ గౌడ్, ఉపాధ్యక్షులుగా ఆర్ల లింగస్వామి యాదవ్, రమావత్ రాజు నాయక్, ప్రధాన కార్యదర్శిగా వాకిటి బాల్‌రెడ్డి కోశాధికారిగా రెవెల్లి అశోక్, కార్యదర్శిగా ఉప్పల శేఖర్ రెడ్డి, సహాయ కార్యదర్శిగా కేసారం పూజా సంపత్ రెడ్డి కార్యవర్గ సభ్యులు ఎన్నికయ్యారు.

## వివాహ వేడుకల్లో సర్పంచ్

**ప్రజాపక్షం/రామన్నపేట :** చౌటుప్పల్ ఎస్‌ఎంఆర్ నిశిక కన్వెన్షన్ హాల్ లో జరిగిన ఇంద్రపాలనగరం వడ్డెర సంఘం అధ్యక్షులు బోదాస్ సత్యనారాయణ అనిత ల కుమారుడికీ వరికుప్పల శోభ నర్సింహాల కుమార్తె రక్షిత అభిరామ్‌ల వివాహ వేడుకల్లో గ్రామ సర్పంచ్ గర్దాస్ విక్రమ్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నల్ల జయసుధ స్వామి, 11వ వార్డ్ సభ్యులు వరికుప్పల స్వామి పాల్గొన్నారు.

# కబ్జాకోరులను వదిలే ప్రసక్తే లేదు

### టిఆర్‌పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టె జానయ్య యాదవ్



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** జాతీయ రహదారి సమీపంలోని కె.టి.అన్నారం రోడ్డులో 10 ఏండ్ల క్రితం నిర్మాణమై ఉన్న వివి ఎంక్లేవ్ గ్రేటెడ్ కమ్యూనిటిలో పార్కును వెంచర్ నిర్వాహకులు అధికార పార్టీని అడ్డం పెట్టుకొని ఖబ్జా చేయడం జరిగిందని ఈ కబ్జా కోరులను వదిలే ప్రసక్తే లేదని టిఆర్‌పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టె జానయ్య యాదవ్ హెచ్చరించారు. గురువారం వివి ఎంక్లేవ్‌లో ఆక్రమణకు గురైన పార్కును ఆయన తమ పార్టీ నేతలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్కులో 700 గజాల స్థలాన్ని వెంచర్ నిర్వాహకులు ఇతరులకు అమ్ముకోవడం జరిగిందన్నారు. ఈ విషయం గ్రేటెడ్ కమ్యూనిటిలో నివాసం ఉంటున్న వారు కలెక్టర్‌కు, మున్సిపల్ కమీషనర్‌కు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదన్నారు. అధికార పార్టీకి చెందిన వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అండదండలతో అదే కులానికి చెందిన తన బంధువు శేఖర్ రెడ్డి కొనుగోలు చేసి ఇల్లు నిర్మాణం చేస్తున్నాడన్నారు. ఇదేమని ప్రశ్నించిన కమ్యూనిటిలోని కొంతమందిపై అక్రమ కేసులు బనాయించి తీవ్ర ఇబ్బందులకు గురిచేశారన్నారు. ఈ స్థలంలో ఆనాడు మంత్రిగా ఉన్న జగదీష్ రెడ్డి రూ.15లక్షలు పార్కు అభివృద్ధికి మంజూరి చేయించారని రూ.50వేలు ఖర్చు చేసి క్రీడా పరికరాలను అందులో ఏర్పాటు చేశారన్నారు. దీని ప్రారంభోత్సవం రోజు వేసిన శిలాఫలకాన్ని తొలగించి పార్కు గోడను కూల్చి స్థలాన్ని ఖబ్జా చేసి అమ్మడం జరిగిందన్నారు. ఈ విషయమై సంఘటనా స్థలం నుండే మున్సిపల్ కమీషనర్ హన్మంత రెడ్డికి జానయ్య యాదవ్ ఫోన్ చేయగా ఎత్తక పోవడంతో మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారి సోమయ్యకు ఫోన్‌చేసి అడుగగా ఆ స్థలం ఖబ్జా కాదని అన్ని కాగితాలు ఉన్నాయని చెప్పడం గమనార్హం. దీనిపై జానయ్య స్పందిస్తూ అధికార పార్టీ నాయకుల ఒత్తిడితోనే అధికారులు ఇలా చెబుతున్నారని ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి దీనిపై స్పందించి ఖబ్జాదారుల భరతం పట్టాలని కోరారు. ఇది అక్రమమో సక్రమమో ఆధారాలు తాను ప్రజల ముందు పెడుతానని సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు మామిడి అంజయ్య, జిల్లా మహిళా అధ్యక్షురాలు మన్నె మంజుల, పట్టణ అధ్యక్షులు కుంభం నాగరాజు, విద్యార్థి విభాగం అధ్యక్షుడు మామిడి శోభన్, నాయకులు కుంభం వెంకన్న పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూముల ఆక్రమణపై అధికారులకు వినతి




**ప్రజాపక్షం/నేరేడుచర్ల :** మున్సిపాలిటి పరిధిలోని రామాపురంలో స్మశాన వాటిక, కనకదుర్గ ఆలయానికి చెందిన దేవుని మాన్యం ప్రభుత్వ భూములు అక్రమంగా అక్రమణకు గురవుతున్నాయని ఆరోపిస్తూ స్థానికులు గురువారం తహశీల్దార్, సైదులు, మున్సిపల్ కమీషనర్ నాగరాజుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ సర్వే నంబర్ 390, 390/2, 394, 391లో స్మశాన వాటిక స్థలం, కనకదుర్గమ్మ ఆలయానికి చెందిన దేవుని మాన్యం ప్రభుత్వ భూములు ఉన్న ప్రాంతాన్ని రామాపురం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ చింతమల్ల సైదులు అక్రమంగా చెట్లను తొలగించి, భూమిని చదును చేసి ఆక్రమించుకున్నారని ఆరోపించారు. గతంలో ఆ స్థలంలో ఎస్‌సి కార్పోరేషన్ నిధుల నుండి కమ్యూనిటి హాల్ నిర్మాణం చేపట్టి అసంపూర్తిగా వదిలేసి, నిధులను దుర్వినియోగం చేశారన్నారు. ప్రస్తుతం కమ్యూనిటి హాల్ కూడా తనదే అంటున్నారని ఆరోపించారు. అక్రమంగా చదును చేసిన భూమిలో జరుగుతున్న పనులను వెంటనే నిలిపివేసి, భూమి ఆక్రమణకు గురికాకుండా చూడాలన్నారు. భూమి సరిహద్దులు నిర్ణయించి దురాక్రమనకు పాల్పడుతున్న వారిపై అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు. మున్సిపల్ మాజీ చైర్మన్ చందమల్ల జయబాబు, మాజీ సర్పంచ్ చందమల్ల జయబాబు, మాజీ సర్పంచ్ జంగిలి వెంకటేశ్వర్లు, స్థానికులు పోకబత్తిన శేఖర్, కొదమగుండ్ల నాగరాజు, మెండే జానయ్య, పాపయ్య, సతీష్ పాల్గొన్నారు.

# తీవ్రమైన పేగు చీలిక, సెప్సిస్ రోగికి యశోదలో అరుదైన శస్త్రచికిత్స




**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** తీవ్రమైన పేగు చీలిక,సెప్సిస్,బహుళ అవయవ సమస్యలతో ప్రాణాపాయ స్థితిలో ఉన్న 55 ఏళ్ల రోగికి మలక్‌పేట్ యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వైద్యులు అత్యంత క్లిష్టమైన అత్యవసర శస్త్రచికిత్స నిర్వహించి ప్రాణాలు కాపాడారు.గురువారం నల్గొండలోని శాలిని రెసిడెన్సీలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో యశోదా ఆసుపత్రి వైద్యులు డాక్టర్ వెంకట శ్రీపతి,డాక్టర్ గుప్త శశిధర్ రెడ్డి వివరాలు వెల్లడించారు.చిట్యాలకు చెందిన ఉయ్యాల నర్సింహ అనే రోగి గత కొంతకాలంగా తీవ్రమైన కడుపు దిగువ భాగ నొప్పి, వణుకులతో కూడిన జ్వరం,ఆకలి లేకపోవడం,మలవిసర్జన కాకపోవడం వంటి సమస్యలతో బాధపడుతున్నారని తెలిపారు. ఇతర ఆసుపత్రిలో లాపరోస్కోపిక్ అప్పెండిక్స్ శస్త్రచికిత్స అనంతరం పరిస్థితి మరింత విషమించడంతో మెరుగైన చికిత్స కోసం యశోద ఆసుపత్రికి తరలించినట్లు చెప్పారు.సమగ్ర వైద్య పరీక్షలు,స్కానింగ్,ల్యాబ్ పరీక్షల అనంతరం రోగికి పేగు చీలిక (కోలన్ పర్ఫొరేషన్),అప్పెండిక్యులర్ అబ్సెస్, సెప్సిస్‌తో పాటు బహుళ అవయవాల పనితీరు దెబ్బతిన్నట్లు గుర్తించినట్లు తెలిపారు. రోగి పరిస్థితి అత్యంత ప్రమాదకరంగా ఉండటంతో వెంటనే అత్యవసర శస్త్రచికిత్స చేయాలని నిర్ణయించినట్లు చెప్పారు.డాక్టర్ వెంకటేష్ శ్రీపతి ఆధ్వర్యంలోని వైద్య బృందం ఎమర్జెన్సీ ఎక్స్‌ప్లోరేటరీ లాపరోటమీ, రైట్ హెమికోలెక్టమీ, ఐలియో ట్రాన్స్‌వర్స్ సైడ్‌టుసైడ్ అనాస్టమోసిస్ వంటి క్లిష్టమైన శస్త్రచికిత్సలను విజయవంతంగా నిర్వహించినట్లు వివరించారు. రోగికి డయాబెటిస్, రక్తపోటు వంటి ఇతర ఆరోగ్య సమస్యలు ఉండటంతో చికిత్స మరింత సవాలుగా మారిందన్నారు.ఈ సమావేశంలో యశోద హాస్పిటల్ వైద్యుడు డాక్టర్ కళాధర్,ఏనుగు వాసుకిరణ్ రెడ్డితదితరులు పాల్గొన్నారు.



## గుడిసెలు లేని నియోజకవర్గంగా తీర్చిదిద్దుతా

**ప్రజాపక్షం/హాలియా:** గుడిసెలు లేని నియోజకవర్గంగా సాగర్ ప్రాంతాన్ని తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే కుందూరు జై వీర్ రెడ్డి అన్నారు.ఇందిరమ్మ ఇళ్లకు అర్హులైన లబ్ధిదారులకు మంజూరు పత్రాలను గురువారం హాలియా తాసిల్దార్ కార్యాలయంలో అందజేశారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సాగర్ నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇండ్లకు అర్హులైన లబ్ధిదారులను దశలవారీగా గుర్తించి వారందరికీ ఇందిరమ్మ ఇళ్లను అందజేస్తామని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు. అనంతరం తాసిల్దార్ కార్యాలయ ఆవరణ, మున్సిపల్ కార్యాలయంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి,వైస్ చైర్మన్ గౌని రాజా రమేష్ యాదవ్,పార్టీ అధ్యక్షుడు కౌన్సిలర్ కుందూరు వెంకటరెడ్డి,కౌన్సిలర్లు, వివిధ స్థాయిల నాయకులు పాల్గొన్నారు.

## దాడి కేసులో ఇద్దరు అరెస్టు కోర్టు రిమాండ్

**ప్రజాపక్షం/నార్కట్‌పల్లి :** పాత పంచాయతీ వివాదం నేపథ్యంలో ఓ కుటుంబంపై దాడికి పాల్పడిన ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి న్యాయస్థానం ముందు హాజరుపరచగా, కోర్టు వారికి రిమాండ్ విధించి నట్లు ఎస్ఐ పి విష్ణుమూర్తి తెలిపారు.ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం ఈ నెల 12వ తేదీన నార్కట్‌పల్లి మండలంలోని గోపాలాయిపల్లి గ్రామానికి చెందిన దేశగాని మచ్చగిరి తనకు ఉన్న పాత పంచాయతీ వివాదాన్ని మనసులో పెట్టుకొని అదే గ్రామానికి చెందిన గుత్తా రవీందర్ రెడ్డిని బూతులు తిడుతూ చేతులతో దాడి చేశాడు. అనంతరం అదే రోజు సాయంత్రం సుమారు 5.45 గంటల సమయంలో దేశగాని మచ్చగిరితో పాటు దేశగాని శ్రీధర్ కలిసి గుత్తా రవీందర్ రెడ్డి నివాసానికి వెళ్లారు.ఆ సమయంలో రవీందర్ రెడ్డి,అతని భార్య గుత్తా కవిత ఇంట్లో ఉండగా,నిందితులు అక్రమంగా ఇంట్లోకి ప్రవేశించి బూతులు తిడుతూ దాడికి పాల్పడ్డారని ఆరోపణలు ఉన్నాయి. అంతేకాకుండా ఇంటి పైకప్పుపై రాళ్లు, ఇటుక ముక్కలు విసిరి భయాందోళనలకు గురి చేయడంతో పాటు చంపేస్తామని బెదిరించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.బాధితురాలు గుత్తా కవిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు నార్కట్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు.కేసును నార్కట్‌పల్లి ఎస్ఐ పి విష్ణుమూర్తి దర్యాప్తు చేసి,నిందితులు దేశగాని మచ్చగిరి, దేశగాని శ్రీధర్‌లను గురువారం అరెస్టు చేశారు.అనంతరం వారిని న్యాయస్థానం ముందు హాజరుపరచగా,న్యాయమూర్తి రిమాండ్ విధించినట్లు పోలీసులు తెలిపారు.శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు.

## డిఆర్‌ఓ దశరథ్ నాయక్‌కు సన్మానం

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** రంగారెడ్డి జిల్లా నుంచి పదోన్నతిపై జిల్లా రెవెన్యూ అధికారిగా (డీఆర్‌ఓ) బాధ్యతలు స్వీకరించిన ఆర్. దశరథ్ నాయక్‌ను గురువారం గిరిజన సేవా ఉద్యోగ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. జిల్లా కలెక్టరేట్‌లోని డీఆర్‌ఓ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ గిరిజన వర్గాలకు చెందిన అధికారి డీఆర్‌ఓ స్థాయికి ఎదగడం యువతకు ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వ పరిపాలనలో ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాల అమలులో కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. నల్గొండ జిల్లాలో ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఏవో మోతీలాల్, ధారావత్ బాల్సా నాయక్,నరసింహ నాయక్, మాజీ సర్పంచ్ కుర్ర లింగా నాయక్, టీఎస్ఆర్టీసీ ఉద్యోగి మంగు నాయక్, భీమా నాయక్,రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.





## నెల్లికల్ లిఫ్ట్ పనులను త్వరగా పూర్తి చేయాలి

**ప్రజాపక్షం / తిరుమలగిరి సాగర్** : ప్రస్తుతం జరుగుతున్న పనులు గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రారంభించి చేపట్టినవేనని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కొత్తగా చేపట్టిన అభివృద్ధి పనులు ఏవీ లేవని మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ విమర్శించారు.నెల్లికల్ లిఫ్ట్ పురోగతి పనులను గురువారం రైతులతో కలిసి ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా నోముల భగత్ మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రారంభించిన ప్రాజెక్టులనే ఇప్పుడు కొనసాగిస్తున్నారని ఆరోపించారు.రైతులకు సాగునీరు సకాలంలో అందేలా లిఫ్ట్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను కోరారు.అభివృద్ధి పనుల్లో రాజకీయాలకు తావు లేకుండా రైతుల ప్రయోజనాలే ప్రధానంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పిడిగం నాగయ్య ముదిరాజ్,కర్ణ నర్సిరెడ్డి,పెద్దిరాజు,కార్తీక్,మల్లికార్జున్,భాను,బిఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 19 నుంచి తరగతులు ప్రారంభం

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్** :ఈ నెల 19 నుంచి నాగార్జున ప్రభుత్వ కళాశాలలో డిగ్రీ,పీజి తరగతులు ప్రారంభమవుతాయని కళాశాల ప్రిన్సిపాల్ డా. సముద్రాల ఉపేందర్ తెలిపారు. గురువారం కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం 2026/27 నుంచి విద్యార్థులకు ముఖ గుర్తింపు హాజరు అమలు పరుస్తున్నామని తెలిపారు.ప్రతి విద్యార్థి తప్పకుండా కళాశాలకు హాజరు కావాలని అన్నారు. కనీసం 75శాతం హాజరు ఉన్నవారికే ఉపకారవేతనాలు మంజూరు అవుతాయని పేర్కొన్నారు. పూర్తి హాజరు శాతం ఉన్నవారినే పరీక్షలు రాయడానికి అనుమతిస్తామని తెలిపారు. ఇప్పటికే ఎస్సి విద్యార్థులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుండి ఉపకారవేతనాలు మంజూరు అయ్యి వారి వారి బ్యాంక్ ఖాతాల్లో జమ అయ్యాయని అలా జమ అయినవారు వెంటనే కళాశాలకు వచ్చి కళాశాల ఫీజుచెల్లించాలని కోరారు.

## అంగన్‌వాడీ బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలి

**ప్రజాపక్షం/నాంపల్లి** : బడి ఈడు పిల్లలను అంగన్‌వాడీ కేంద్రంలో చేర్పించాలని అంగన్‌వాడీ టీచర్ ఎడమ సుమతమ్మ తల్లులకు సూచించారు. సుంకిశాల అంగన్‌వాడీ కేందర్రంలో అధ్యక్షతన అంగన్‌వాడీ బడిబాట కార్యక్రమం నిర్వహించారు. అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లలకు ఒక పూట ఉచిత భోజనం,రోజుకు ఒక గుడ్డు, ఆకుకూరలతో పప్పు, సాయంత్రం మురుకులు అందిస్తున్నామని తెలిపారు.చక్కని ఆహ్లాదకరమైన వాతావరణం, విశాలమైన ఆట స్థలం, అంగన్‌వాడీ భవనం ఉన్నాయన్నారు.ఆటపాటలతో విద్య, మానసిక అభివృద్ధి, శారీరక అభివృద్ధి జరిగేలా ఇంగ్లిష్, తెలుగులో బోధన ఉంటుందని చెప్పారు. పాటలు, కథలు, స్వేచ్ఛ ఆటలు, కిడ్స్ వేర్‌తో పాటు అమ్మను మరిపించే అంగన్‌వాడీ టీచర్, ఆయా ఉంటారన్నారు.ఈ కార్యక్రమంలో తల్లులు,కిశోర బాలికలు,గ్రామ పెద్దలు,ఆయమ్మ పాల్గొన్నారు.



## దివ్యాంగుల కోసమే భవిత కేంద్రం



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్** : దివ్యాంగుల యోగక్షేమాలు చూసుకోవడం కోసమే భవిత కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని దివ్యాంగులు వారి తల్లిదండ్రులు భవిత కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఐఈ కోఆర్డినేటర్, సిఎంఓ రేణుక అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా జిల్లా సహిత విద్య కోఆర్డినేటర్ రేణుక, హుజూర్‌నగర్‌లోని భవిత కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలకు అన్ని సదుపాయాలు చక్కగా కల్పించినారని, మంచి కార్యక్రమాలు చేస్తున్నారని కొనియాడారు. సమగ్ర శిక్ష అభియాన్ ద్వారా ఉపకరణాలు అలవెన్స్ ఇప్పించబడునని, ఫిజియోథెరపి వంటి కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయని, పిల్లలకు కావల్సిన తర్ఫీదులు భవిత కేంద్రంలోని నిర్వాహకులు నేర్పిస్తారని వివరించారు. మండల విద్యాధికారి సైదా నాయక్, జడ్పిహెచ్ఎస్(బి) ఎన్ఎస్‌పి క్యాంప్ ఇంచార్జి హెచ్ఎం జానీ, సూర్యాపేట జిల్లా విద్యాశాఖ కార్యాలయ సిబ్బంది వెంకటేశ్వర్లు, ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ మీరా, భవిత కేంద్రం నిర్వాహకులు శ్రీనివాస్, కేర్ వాలంటరీ నాగమణి పాల్గొన్నారు.

## బసవలింగేశ్వర కాలనీలో మౌలిక వసతులు కల్పించాలని వినతి

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి** : రేవనపల్లి బసవలింగేశ్వర స్వామి కాలనీలో మౌలిక వసతులు కల్పించాలని కోరుతూ కాలనీవాసులు పోచంపల్లి మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు, కమిషనర్ అంజన్ రెడ్డిలకు గురువారం వినతి పత్రాన్ని సమర్పించారు. అధ్యక్షులు కొమ్ము లక్ష్మణ్ ఆధ్వర్యంలో గత 20 సంవత్సరాల నుండి ఎదుర్కొంటున్న మౌలిక సమస్యల పైన సమావేశం ఏర్పాటు చేశారు. కాలనీవాసులు గత 15 సంవత్సరాల నుండి నిర్మించుకున్న ఇండ్లకు ఇంటి నెంబర్లు, నల్ల కలెక్షన్లు, విద్యుత్ సరఫరా, డ్రైనేజ్ రోడ్లు సౌకర్యాలు లేకుండా జీవితాన్ని గడుపుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేస్తూ మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లుకు వినతి పత్రం ఇచ్చినట్లు తెలిపారు. సానుకూలంగా స్పందించి సమస్యలను ఒక్కొక్కటిగా పరిశీలించి కచ్చితంగా మీ యొక్క బసవలింగేశ్వరకాలానికి న్యాయం చేస్తానని హామీ లభించిందని అన్నారు. వివరాలు సేకరించాలని మున్సిపల్ కమిషనర్ను చైర్మన్ ఆదేశించగా నిస్వార్థంగా సమీక్ష చేసి నివేదిక సమర్పించినట్లు తెలిపారు.ఎమ్మార్వో శ్రీనివాస్ రెడ్డి ఆర్.ఐ.సర్వేయర్ సాయి కరెంట్ ఏ.ఈ.శ్రీనివాస్ లైన్మెన్ బాబుజాన్ మున్సిపల్ సిబ్బందికి బస్వాలింగేశ్వర స్వామి కాలనీ వాసులు ధన్యవాదాలు తెలిపారు. గౌరవ అధ్యక్షులు కర్నాటి పురుషోత్తం, గౌరవ సలహాదారులు లక్ష్మీనారాయణ, జనరల్ సెక్రెటరీ వేముల ఎలేందర్, సహాయ కార్యదర్శి గుండు సత్యనారాయణ, డైరెక్టర్లు వెంకటేశం నరేందర్ స్వామి పాల్గొన్నారు.

## మోడల్, కెజివిబి స్కూళ్లను స్పెషల్ కలెక్టర్ పరిశీలన



**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం** :మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయంలో (సర్) స్పెషల్ ఇంటెన్స్ రివిజన్ ప్రక్రియపై జరుగుతున్న పనులను అధికారులను మండల స్పెషల్ ఆఫీసర్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కెసి ప్రమీల అడిగి తెలుసుకున్నారు. మండల స్పెషల్ ఆఫీసర్ గా బాధ్యతలు చేపట్టాక మొదటిసారి మండల కేంద్రంలో పర్యటించారు. సందర్భంగా కేంద్రం వరి కొనుగోలు కేంద్రం, మోడల్ స్కూల్, కేజీవీబీలను సందర్శించారు. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన నాణ్యత హాస్టల్ నిర్వహణ తరగతుల నిర్వహణను పరిశీలించారు. రైతుల నుంచి వడ్ల సేకరణ ప్రక్రియ తూకం విధానం చెల్లింపుల వివరాలను పరిశీలించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా పారదర్శకంగా కొనుగోలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. అందుబాటులో ఉన్న విద్యార్థులతో మాట్లాడుతూ మొబైల్ ఫోన్లకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నా యొక్క తాహ సిల్దార్ మమత, స్థానిక మండల విద్యాధికారికి గోలి శ్రీనివాస్, ఆర్ఐ జుబేరుద్దీన్, కెవిజివిబి స్పెషల్ ఆఫీసర్ శివరంజని తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర్లు మృతి బిజెపికి తీరని లోటు

**ప్రజాపక్షం/గరిడేపల్లి** : తెలంగాణ మలిదశ పోరాట నాయకులు, బిజెపి ఓబిసి మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు మేకల వెంకటేశ్వర్లు ఆకస్మిక మృతి భారతీయ జనతా పార్టీకి తీరని లోటని మాజీ శాసనసభ్యులు, భాజాపా కేంద్ర నాయకులు సంకినేని వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం మండలంలోని గడ్డిపల్లి గ్రామంలో మేకల వెంకటేశ్వర్లు స్వగృహంలో నిర్వహించిన సంతాప కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అంకితభావం, కృషి పట్టుదలతో ముందుకు సాగే తత్వం ఆయన సొంతమన్నారు. అనంతరం కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పిస్తూ ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.





## స్వామి అనుగ్రహం అందరిపై ఉండాలి

**ప్రజాపక్షం/అనంతగిరి** : శ్రీఅభయాంజనేయ స్వామి అనుగ్రహం అందరిపై ఉండాలని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. గురువారం మండలంలోని అమీనాబాద్ గ్రామంలో శ్రీ అభయ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో ఆయన హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గోపతి లలిత, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు నల్ల భూపాల్ రెడ్డి, పూర్ణ, మాజీ ఎంపిటిసి చిత్తలూరు సుధాకర్ పాల్గొన్నారు.




## ఎంపిఎస్ పాఠశాల ప్రీ-ప్రైమరీ విభాగం ప్రారంభం

**ప్రజాపక్షం/నార్కట్‌పల్లి** : పట్టణంలోని ఎంపీఎస్ పాఠశాలలో ప్రీ ప్రైమరీ విభాగాన్ని మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ జేరిపోతుల భరత్ కుమార్ గురువారం ప్రారంభించారు.ఈ సందర్భంగా చిన్నారులకు పాఠ్యపుస్తకాలు, స్లేట్లను పంపిణీ చేసి విద్యాభివృద్ధికి ప్రోత్సాహం అందించారు.అనంతరం నిర్వహించిన అక్షరాభ్యాస కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ చిన్నారులతో మమేకమై విద్య ప్రాముఖ్యతను వివరించారు.చిన్న వయసు నుంచే నాణ్యమైన విద్య అందించడం ద్వారా విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది వేయవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి నర్సింహా, వార్డు సభ్యులు జిల్లా మహేష్,బషీర్,ఉపాధ్యాయ బృందం,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అంబులెన్సే ప్రసూతి గదైంది..!



**ప్రజాపక్షం/నకిరేకల్** : కట్టంగూరు మండలం గార్లబాయిగూడెం గ్రామానికి చెందిన నిండుగర్భిణీ అంజమ్మ(20) పురిటి నొప్పులతో బాధపడుతుండగా గమనించిన కుటుంబ సభ్యులు 108కి సమాచారం ఇవ్వడం జరిగింది. విషయం తెలుసుకున్న కట్టంగూర్ అంబులెన్స్ సిబ్బంది ఇఎంటి శివాని, పైలట్ సమీర్ బాబా గ్రామానికి చేరుకొని గర్భిణీని నల్గొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో కట్టంగూరు హైవే దగ్గర పురిటి నొప్పులు అధికమవడంతో ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ శివాని,పైలట్ సమీర్ బాబా సహాయంతో ఇఆర్‌సిపి డాక్టర్ల సూచన మేరకు నార్మల్ డెలివరీ చేయడం జరిగింది. గర్భిణీ పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చింది. తల్లి బిడ్డ ఇద్దరూ క్షేమంగా ఉన్నారని అంబులెన్స్ సిబ్బంది తెలిపారు. సమయస్ఫూర్తితో అంబులెన్స్ లోనే ప్రసవం చేసిన సిబ్బందిపై ఉన్నతాధికారులు,వైద్య సిబ్బంది,కుటుంబసభ్యులు అభినందించారు.

## యూరియా యాప్ రద్దు చేయాలి

**ప్రజాపక్షం/నకిరేకల్(కట్టంగూర్)** : రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్న యూరియా యాప్‌ను వెంటనే రద్దు చేయాలని, కల్తీ ఎరువులు, విత్తనాలు, పురుగుమందుల విక్రయాలను అరికట్టాలని అఖిల భారత రైతుకూలీ సంఘం (ఏఐకేఎంఎస్) నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షుడు గజ్జి రవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కట్టంగూర్ మండలం ఈదులూరు గ్రామంలోని బూరుగు అంజయ్య విజ్ఞాన కేంద్రంలో గురువారం నిర్వహించిన ఏఐకేఎంఎస్ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఫార్మర్ రిజిస్ట్రేషన్,యాప్ నవీకరణ,పట్టాదారు పాస్‌బుక్‌కు ఫోన్ నంబర్ అనుసంధానం,సాగు విస్తరణ ధ్రువీకరణ వంటి నిబంధనలతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.స్మార్ట్‌ఫోన్‌లు లేని రైతులకు యూరియా పంపిణీ సమస్యగా మారిందని పేర్కొన్నారు. ఈసమావేశంలో బూరుగు సత్యనారాయణ,పెరక శీను, చింతల అంజయ్య,గద్దపాటి అంజయ్య, ఎస్‌కే హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## నాదెళ్ల బాలకృష్ణకు పౌర సన్మానం

**ప్రజాపక్షం/కోదాడ రూరల్** : కోదాడ రూరల్ సీనియర్ లైన్ ఇన్‌స్పెక్టర్, సత్యమేవ జయతే సేవా సమితి వ్యవస్థాపకులు నాదెళ్ల బాలకృష్ణ ప్రతిష్టాత్మక శ్రమశక్తి అవార్డును అందుకున్న సందర్భంగా మండలంలోని రెడ్లకుంట గ్రామం ప్రజలు పౌర సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువాలు, బొకెలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పొలంపల్లి కుటుంబరావు, వైస్ సర్పంచ్ మల్లెల ప్రసాద్ రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు గంగవరపు లక్ష్మణరావు, విద్యుత్ శాఖ సిబ్బంది తిరుపతి రావు, శ్రీనివాసరావు, గ్రామ పెద్దలు రామారావు, అంబరీష్, నర



## కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా జగన్ మోహన్ నియామకం

**ప్రజాపక్షం/రామన్నపేట** : యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన పున్న జగన్ మోహన్ కి ప్రభుత్వ విప్,నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త సమిష్టిగా పనిచేసి కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. మండల అధ్యక్షుడిగా పున్న జగన్ మోహన్ నిరంతరం పార్టీ అభివృద్ధికి కృషి చేసి కార్యకర్తలకు అండగా ఉండాలని కోరారు. కొత్త బాధ్యతలు సవ్యంగా నిర్వహించి పార్టీని మరింత బలోపేతం చేయాలని వేముల వీరేశం ఆశాభావం వ్యక్తం చేశారు.

## పెన్నులు, బ్యాగులు పంపిణీ



**ప్రజాపక్షం/గరిడేపల్లి:** మండల పరిధిలోని కట్టవారి గూడెం గ్రామం 7, 8 వార్డులలో నివాసముంటున్న కడు బీద వర్గాలకు చెందిన 35 మంది పిల్లల భవిష్యత్‌ను గుర్తించి వారి బాగా చదివి భవిష్యత్‌లో మంచి స్థానాలలో ఉండాలని గుడ్ న్యూస్ పౌండేషన్ చైర్మన్ ఉట్కూరి నాగ రాజు ఆధ్వర్యంలో సర్పంచ్ కీత వెంకటేశ్వర్లు గురువారం వారికి బ్యాగులు, పెన్నులు, నోట్ పుస్తకాలు, వాటర్ బాటిళ్లు పంపిణీ చేశారు. పౌండేషన్ అందిస్తున్న సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మీసాల ధనమూర్తి, మీసాల నాగమ్మ, మట్టయ్య, పట్టేటి సుధాకర్, రాయిరాల శ్రీను పాల్గొన్నారు.

## పాఠ్యపుస్తకాలు పంపిణీ



**ప్రజాపక్షం/నకిరేకల్ :**మండలంలోని పాలెం ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు గురువారం పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు. ప్రైవేట్ పాఠశాలకుధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించడం జరుగుతోందని,విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లల ను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలన్నారు.ఇంచార్జీ ప్రధానోపాధ్యాయులు ఎల్.నగేష్,ఉపాధ్యాయులు టి.నర్సింహమూర్తి, జి.కల్పన, కె.విద్యాసాగర్ రెడ్డి పాల్గొన్నారు.

## కుర్చీలు బహూకరణ

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** మున్సిపల్ కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలకు గురువారం 13వ వార్డు కౌన్సిలర్ సూరెపల్లి రాధికా రమేష్ 20 కుర్చీలను బహుకరించారు. పాఠశాల హెచ్‌ఎం వై కృష్ణయ్య ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.




## ప్రైవేట్ స్కూల్స్‌లో అధిక ఫీజులను నియంత్రించాలి

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** ప్రైవేట్ స్కూల్స్‌లో ఫీజులపై నియంత్రణ లేదని, ఇష్టారాజ్యాంగ ఫీజులు వసూలు చేస్తున్నారని, ఫీజులు కట్టలేక చాలామంది మధ్య తరగతి తల్లిదండ్రులు తమ పిల్లల్ని చదివించలేని పరిస్థితి ఏర్పడిందని తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టె జానయ్య యాదవ్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సూర్యాపేటలో విద్యావ్యవస్థ పూర్తిగా వ్యాపారంగా మారిందన్నారు. చాలా పాఠశాలల్లో అడ్డగోలుగా ఫీజు వసూలు చేస్తున్నారని అన్నారు. కొన్ని పాఠశాలలో మధ్య తరగతి వారు తమ పిల్లలను చదివించలేని పరిస్థితి ఏర్పడిందని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యాహక్కు చట్టం 2009ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో విద్యాహక్కు చట్టాన్ని జిల్లాలో ఖచ్చితంగా అమలు చేయాలని అందుకోసం తాము పోరాటం చేస్తామన్నారు. పేదలకు రాజ్యాంగం కల్పించిన హక్కును జిల్లా యంత్రాంగం అమలు చేయడంలేదని అన్నారు. ప్రైవేటు పాఠశాలల్లో అధిక ఫీజులతో పాటు పుస్తకాలు, యూనిఫాంలు, స్టేషనరీ బలవంతంగా అంట కడుతున్నారని, వీటి కోసం పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నారని వీటిపై జిల్లా యంత్రాంగం ఎటువంటి చర్యలు చేపట్టడం లేదని అన్నారు. ప్రైవేట్ స్కూల్స్‌లో పేరెంట్స్ కమి



టిని పొలిటికల్ కమిటిని ఏర్పాటు చేయాలని ఫీజులపై కచ్చితంగా నియంత్రణ చేయాలని అన్నారు. తెలంగాణ రాజ్యాధికార పార్టీ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో అన్ని పాఠశాలల్లో తాము ఆందోళన చేస్తామని చెప్పారు. అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతుల కల్పన చేయాలని, మరుగుదొడ్ల సౌకర్యం లేక విద్యార్థినులు చాలా ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వ పాఠశాలలో మరుగుదొడ్ల నిర్మాణం చేసి పరిశుభ్రంగా ఉంచడానికి తగిన సిబ్బంది నియమించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు మామిడి అంజయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి మీర్ అక్బర్, జిల్లా మహిళా అధ్యక్షురాలు కొన్నె మంజుల, పట్టణ అధ్యక్షుడు కుంభం నాగరాజు, జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి నారాయణదాసు కవిత, విద్యార్థి విభాగం అధ్యక్షుడు మామిడి శోభన్, నాయకులు కోలా కరుణాకర్, లింగాల సైదులు పాల్గొన్నారు.

## ఖాళీ టీచర్ పోస్టుల భర్తీకి డిఇఒకు వినతి



**ప్రజాపక్షం/నార్కట్‌పల్లి :** నార్కట్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను వెంటనే భర్తీ చేసి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేలా చర్యలు తీసుకోవాలని భీమ్ ఆర్మీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు జిల్లా విద్యాశాఖాధికారి కు శుక్రవారం వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు వద్దేపల్లి నాగరాజు మాట్లాడుతూ జెడ్‌పిహెచ్ ఎస్ నార్కట్‌పల్లిలో స్కూల్ అసిస్టెంట్ (తెలుగు),స్కూల్ అసిస్టెంట్ (బయోసైన్స్) పోస్టులు దాదాపు ఏడాది కాలంగా ఖాళీగా ఉన్నాయని,స్కూల్ అసిస్టెంట్ (ఇంగ్లీష్) పోస్టు మూడు నెలలుగా భర్తీ కాకుండా ఉందని తెలిపారు.దీంతో విద్యార్థుల చదువులకు తీవ్ర అంతరాయం కలుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు.గత విద్యా సంవత్సరంలో జిల్లా కలెక్టర్ ఆమోదంతో డీఈవో జారీ చేసిన ఉత్తర్వుల మేరకు జెడిపిహెచ్‌ఎస్ అమ్మనబోల్‌కు చెందిన ఎన్. శ్రీదేవి(ఎస్‌ఏ తెలుగు),పలివెలకు చెందిన పి.రాఘవేంద్ర (ఎస్‌ఏ బయోసైన్స్) లను నార్కట్‌పల్లి పాఠశాలకు తాత్కాలిక సర్దుబాటు చేసినప్పటికీ, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వారిని రిలీవ్ చేయలేదని ఆరోపించారు. ఫలితంగా గత విద్యా సంవత్సరం మొత్తం తెలుగు, బయోసైన్స్ ఉపాధ్యాయులు లేకుండానే బోధన సాగిందని, విద్యార్థులు నష్టపోయారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ మండల కన్వీనర్ బోడ రావణ్ మహారాజ్ తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటిన చందనపల్లి గ్రామస్తులు

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** ఆపదలో ఉన్న గ్రామస్తుడికి అండగా నిలుస్తూ చందనపల్లి గ్రామ ప్రజలు మరోసారి తమ మానవత్వాన్ని చాటుకున్నారు.అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని మలక్‌పేట్ యశోద ఆసుపత్రిలో వెంటిలేటర్‌పై చికిత్స పొందుతున్న నల్లగొండ మండలం చందనపల్లి గ్రామానికి చెందిన జంజురాల మల్లికార్జున్‌కు గ్రామస్తులు లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు.మల్లికార్జున్ పరిస్థితి విషమంగా ఉండటంతో అతని చికిత్సకు భారీ మొత్తంలో ఖర్చు అవుతుండగా,గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్తలు సురిగి రమేష్, జక్కల శంకర్ చందనపల్లి సమాజం వాట్సాప్ గ్రూపులో సహాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఆసందేశానికి స్పందించిన గ్రామ పెద్దలు, యువకులు, మిత్రులు,



గ్రామానికి చెందిన వివిధ ప్రాంతాల్లో ఉన్న దాతలు తమకు తోచినంత సహాయాన్ని అందించారు.స్వల్ప వ్యవధిలోనే సుమారు లక్ష రూపాయలు సమీకరించి బాధిత కుటుంబానికి అందజేశారు.సేకరించిన నగదును సామాజిక కార్యకర్తలు హైదరాబాద్ లోని యశోద ఆసుపత్రికి వెళ్లి మల్లికార్జున్ భార్యకు అందజేశారు.

## నేడు నీరు విడుదల

**ప్రజాపక్షం/డిండి:** డిండి ఆయకట్టు రైతాంగానికి వానాకాలం పంటలు వరి నాట్లు వేసుకునేందుకు దేవరకొండ ఎంఎల్‌ఏ నేనావత్ బాలునాయక్ శుక్రవారం ప్రాజెక్ట్ నీటిని సంబంధిత అధికారులు, రైతులతో కలిసి విడుదల చేయనున్నారు. ఈ మేరకు గురువారం ప్రాజెక్ట్ అధికారులు ప్రధాన కాలువలో ఉన్నటువంటి పూడికను జేసిబిలతో తొలగించి, మరమ్మతులు చేశారు. మరమ్మతులు జరుగుతున్న పనులను డిండి మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర్‌రావు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మైనోద్దిన్, డిండి ఎస్ఐ సిహెచ్ బాలకృష్ణలు పర్యవేక్షించారు.



## వధూవరులకు ఆశీర్వాదం

**ప్రజాపక్షం/చింతపల్లి :** మర్రిగూడెం మండల సీనియర్ రిపోర్టర్ ఆకుల రఘుమయ్య కుమారుడి వివాహానికి ప్రజాపక్షం అడ్వటైజింగ్ జనరల్ మేనేజర్ మదన్, ప్రజాపక్షం జిల్లా బ్యూరో ఇంచార్జి జిల్లా యాదయ్యలు హాజరయి నూతన వధూవరులను ఆశీర్వదించారు. మండల పరిధిలోని మాల్ వెంకటేశ్వరనగర్‌లో ఎస్‌విఆర్ ఫంక్షన్ హాల్‌లో గురువారం జరిగిన కృష్ణకాంత్, ఆధిత్యసుధన్ వివాహానికి పలువురు పాత్రికేయులు హాజరయి నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు.

## ఉక్కపోత – కుండపోత

### సాగర్‌లో గంటపాటు కురిసిన వాన.. నేలకొరిగిన చెట్లు

### 4.8 సెంటీమీటర్ల వర్షపాతం నమోదు



**ప్రజాపక్షం/నందికొండ:** నాగార్జునసాగర్‌లో గురువారం సాయంత్రం ఉరుములు,మెరుపులు,ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. దాదాపు గంటపాటు ఏకధాటిగా కురిసిన వర్షంతో 4.8 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు.వర్షానికి తోడు వీచిన బలమైన ఈదురు గాలుల ప్రభావంతో పలుచోట్ల చెట్లు,చెట్ల కొమ్మలు విరిగి నేలకూలాయి.దీంతో పాదచారులు, వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సాయంత్రం సమయంలో వర్షం ప్రారంభం కావడంతో రోడ్లు జలమయమయ్యాయి.బయటకు వచ్చిన ప్రజలు దుకాణాలు, భవనాల వద్ద ఆశ్రయం పొందాల్సి వచ్చింది.భారీ వర్షం కారణంగా కాలనీలో విద్యుత్ సరఫరాకు కూడా అంతరాయం ఏర్పడింది.దీంతో ప్రజలు అసౌకర్యానికి గురయ్యారు. అనంతరం విద్యుత్ సిబ్బంది సరఫరా పునరుద్ధరణకు చర్యలు చేపట్టారు.కొద్ది రోజులుగా కొనసాగుతున్న ఉక్కపోత నుంచి ప్రజలకు ఈ వర్షం ఉపశమనం కలిగించింది. అయితే ఉరుములు, మెరుపులు, ఈదురు గాలుల కారణంగా కొంతసేపు ప్రజల్లో ఆందోళన నెలకొంది.

## కోదాడలో బిఆర్‌ఎస్ నాయకుల ముందస్తు అరెస్టు

**ప్రజాపక్షం/కోదాడ:** పట్టణంలోని గురువారం తెల్లవారుజామున టిఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షులు ఎస్‌కె నయీంను పోలీసులు ఆయన నివాసం వద్ద అదుపులోకి తీసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఇదే సమయంలో పట్టణంలోని బిఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలను ముందస్తుగా అరెస్టు చేసి స్టేషన్‌కు తీసుకవచ్చారు. హైద్రాబాద్‌లో విద్యార్థులు నిరుద్యోగులపై జరిగిన లాఠీఛార్జికి నిరసనగా పార్టీ నాయకులు హైద్రాబాద్‌కు వెళ్లే అవకాశం ఉందన్న సమాచారంతో ముందస్తు చర్యల్లో బాగంగా అరెస్టులు చేపట్టినట్లు తెలిసింది. అరెస్టైన నాయకులను సుమారు ఐదు గంటల పాటు పోలీస్ స్టేషన్‌లో నిర్బంధించారు. అనంతరం వ్యక్తిగత పూచికత్తుపై విడుదల చేశారు. అరెస్టైన వారిలో కౌన్సిలర్ చీమ నరేష్, కందుల చంద్రశేఖర్, అల్వాల వెంకట్, మాజీ కౌన్సిలర్ మేదర లలిత, పిట్టల భాగ్యమ్మ, యువజన నాయకులు దొంగరి శ్రీనివాసరావు, చలిగంటి వెంకట్, కరీముల్లా బాబా, చీమ శ్రీనివాస్, నాగుల్, హనుమానాయక్, కాసాని మల్లయ్యగౌడ్, గొర్రె రాజేష్, జానీ, కర్ల నర్సింహా ఉన్నారు.

